01ATP23F_01ATP23F.qxd 23-02-2024 PM 11:52 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 24 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధమైన తెలుగుదేశం

**- నేడే తెలుగుదేశం మొదటి జాబితా విడుదల - 9 అసెంబ్లీ స్థానాల్లో క్లారిటీ - మొదటి జాబితాలో నలుగురికి పైగా అవకాశం**



ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎమ్మెల్యే పయ్యావులకేశవ్, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, సురేంద్రబాబు, జెసి అస్మిత్‌రెడ్డి, పెనుకొండ సవితమ్మ, డాక్టర్ సునీల్, బండారు శ్రావణిశ్రీ

**అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో**

ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ తరపున రాబోయే ఎన్నికల్లో శాసనసభ స్థానాలకు బరిలో దిగే అభ్యర్థులను ప్రకటించేందుకు సిద్ధమైంది. ఇందులో మొదటి జాబితాను శనివారం ప్రకటించేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా టిడిపి ముఖ్యనాయకులను శనివారం ఉదయమే పార్టీ కార్యాలయానికి రావాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి దాదాపు 10 స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరపున పలు సర్వేనివేదికల ఆధారంగా కసరత్తు చేసి కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక నాలుగు స్థానాలకు మాత్రమే పూర్తిస్థాయిలో పెండింగ్ పెట్టినట్లు తెలుస్తోంది. శనివారం రాష్ట్రస్థాయిలో దాదాపు 60 మంది అభ్యర్థుల జాబితాను తెలుగుదేశం విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ ఆయా స్థానాలకు క్లారిటీ అయిన అభ్యర్థులను పరిశీలిస్తే హిందూపురానికి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండకు పయ్యావుల కేశవ్, తాడిపత్రికి జెసి అస్మిత్‌రెడ్డి, రాయదుర్గం స్థానానికి కాలవ శ్రీ నివాసులు, కళ్యాణదుర్గం స్థానానికి అలిమినేని సురేంద్రబాబు, పెనుకొండ శాసనసభ స్థానానికి సబిత, రాప్తాడు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత, శింగనమల స్థానానికి బండారు శ్రావణిశ్రీ, పుట్టపర్తికి పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె వెంకట కిషోర్‌రెడ్డి లేదా కోడలు సిందూర, మడకశిర శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్ పేర్లను టిడిపి అధిష్టాన వర్గం ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అనంతపురం అర్బన్, ధర్మవరం, కదిరి, గుంతకల్లు శాసనసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక కొల్లిక్కి రాలేదని సమాచారం. బిజెపి, జనసేనతో తెలుగుదేశం పొత్తులు పెట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ధర్మవరం, కదిరి శాసనసభ స్థానాలను భారతీయ జనతా పార్టీ, అనంతపురం అర్బన్ శాసనసభ స్థానాన్ని జనసేన గట్టిగా అడుగుతున్నట్లు తెలుస్తోంది. బిజెపి అడుగుతున్న స్థానాల్లో తెలుగుదేశం పార్టీ కూడా గట్టిగా చెబుతోంది. కదిరి శాసనసభ స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లేదా ఆయన సతీమణి కందికుంట యశోధమ్మకు టికెట్ ఇవ్వాలని అధిష్టాన వర్గం సూచన ప్రాయంగా నిర్ణయించింది. అనంతపురం అర్బన్ స్థానానికి కూడా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేరు ప్రముఖంగానే వినిపిస్తోంది. చౌదరి పేరునే ఖరారు చేస్తారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేన పార్టీకి, ధర్మవరం శాసనసభ స్థానాన్ని బిజెపి వారికే కేటాయించే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. దీంతో పొత్తుల్లో భాగంగా అడిగే సీట్లకు సంబంధించి చివర్లో నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. శనివారం ప్రకటించే తెలుగుదేశం అధిష్టానం ప్రకటించే మొదటి జాబితాలో హిందూపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి, రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు, కళా ్యణదుర్గం నుంచి అలిమినేని సురేంద్రబాబు, పెనుకొండ నుంచి సవిత పేరు ఉంటే అవకాశం కినిపిస్తోంది.

శ్రీ కొండమీద వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం సుస్వాగతం
పూల నారాయణస్వామి వైసిపి నాయకులు బి.కె.యస్. మం.
పూల రంగనాథ్ వైసిపి మండల యువజన ప్రధానకార్యదర్శి బి.కె.యస్.

శ్రీ కొడమీద వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయుచున్న భక్తులకు
స్వాగతం సుస్వాగతం
నీలం భాస్కర్ జెడ్పిటిసి బి.కె.యస్. మం.
పసులూరు బయపరెడ్డి జె.సి.యస్. మండల కన్వీనర్
శ్రీనివాస రెడ్డి చెదుళ్ల గ్రామ సర్పంచ్ బి.కె.యస్. మండలం
ముత్యాల రంగా (రాయల్) బి.కె.యస్. మండల స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షులు
సాకే లక్ష్మీనారాయణ బి.కె.యస్. మండల స్టోర్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు
రామ్మోహన్‌రెడ్డి వైసిపి నాయకులు, జంతులూరు గ్రామం

తొండపాడు శ్రీ బొలికొండ రంగనాథస్వామి రథోత్సవ ఆహ్వానం
గుత్తి మండలం తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 24-02-2024 న శనివారం స్వామివారి రథోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరవుతున్న గౌరవ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గారికి స్వాగత సుమాంజలులు. భక్తాదులు రథోత్సవానికి విచ్చేసి స్వామి వారి కరుణా కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.
డి.పాండు రంగారెడ్డి ఉత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి
వి.దేవదాసు, ఆలయ కార్యనిర్వహణాధికారి, తొండపాడు.
ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తొండపాడు,గుత్తి మండలం

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రెటరీ సోమేష్‌కుమార్



వివరాలు 4 లో...

శ్రీవారి బ్రహ్మరథోత్సవ ఆహ్వానం
శ్రీ పేట వెంకటరమణస్వామి దేవస్థానము
హిందూ దేవాదాయ-ధర్మాదాయ శాఖ హిందూపురం
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీపేట వెంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం నేడు మధ్యాహ్నం 12.00 గంటలకు నిర్వహిస్తున్నందున అశేష భక్తజనులందరికీ ఇవే మా స్వాగతం సుస్వాగతం
ఆలయ కమిటీ సభ్యులు
జి.రాంమూర్తి, శ్రీమతి కె.భారతి, శ్రీమతి వి.రత్నవిజయ్, శ్రీమతి ఇ.లక్ష్మిదేవి, జి.యస్. చంద్రమోహన్, బి.గోపాల్
శ్రీ బాలాజీ సేవా సంఘం, హిందూపురం
భగీరథి నవీన్ ఆలయ కమిటీ చైర్మన్

## రథోత్సవానికి తరలిరండి

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రసిద్ధి శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయ రథోత్సవం శనివారం జరుగుతుండడంతో పెద్దఎత్తున భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ వనీన్ కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు రథోత్సవం జరుగుతుందని రథోత్సవానికి ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ వనీన్ →



## గంజాయి విక్రేతలు ముఠాపై పోలీసుల ఉక్కుపాదం

వివరాలు 4 లో...

# 25న గ్రూప్-2 పరీక్షలు నిర్వహణ

**- పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఈ నెల 25వతేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 25వతేదీన నిర్వహించనున్న ఏపిపిఎస్సి, గ్రూప్-2 పరీక్షలపై రూట్‌మ్యాప్, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-2 సర్వీసెస్ కింద నిర్వహించనున్న (స్క్రీనింగ్ టెస్ట్) ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలను ఈ నెల 25వతేదీన ఆదివారం నిర్వహించ నున్నామ న్నారు. ఉదయం 10.30 గంటల నుండి 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 32,391 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయ నున్నారన్నారు. జిల్లాలో 111 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఇందు కోసం 38 రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 38 మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులు, 111 మంది లైజన్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని, ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలన్నారు. పరీక్ష కేంద్రాలో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జెరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, మిగతా 3 లో...

## తూతూమంత్రంగా శాశ్వత భూహక్కు రీ సర్వే

**- క్షేత్రస్థాయిలో సమస్యలు - నామమాత్రంగా నాటిన హద్దు రాళ్లు**
**- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు**



నామమాత్రంగా నాటిన హద్దు రాయి



పాతకుండా వదిలేసిన రాయి

**.పుట్లూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్కరించాలన్న సదుద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూరక్ష అనే బృహత్తర కార ్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారు. మండలంలోని సూరేపల్లి, అరకటవేముల, దోసలేడు, మడుగుపల్లి, చింతకుంట, చిన్నమల్లేపల్లి గ్రామాల్లో ఈ కార ్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల రీ సర్వే పూర్తి చేశారు. అయితే భూమి అనుభవ విస్తీర్ణానికి పట్టాదారు పాసుపుస్తకంలో విస్తీర్ణం తేడాలున్నాయి. వీటిని పరిష్కారం మార్గానికి రైతులకు నోటీసులు జారీ చేసి సర్దిచెప్పే ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో సర్వే అధికారులు ఉమ్మడి ఖాతాలుగా పెట్టడంతో రైతులకు తలనొప్పిగా మారుతోంది. అంతేకాకుండా రైతుల పొలాల హద్దు రాళ్లు నాటేందుకు గుత్తేదారులకు అధికారులు ఇవ్వడంతో వారు ఇష్టానుసారంగా చేయి తగిలితే కిందపడే విధంగా వున్నాయి. కొని ్నచోట్ల రాళ్లు పాతకుండా వదిలేశారు. మరికొన్ని అర అడుగులోతు కూడా పాతలేదు. దీంతో మళ్లీ సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వం ఒక్కొక ్క హద్దు రాయి నాటేందుకు 130 రూపాయలు కేటాయించినట్లు సమాచారం. కాగా గుత్తేదారులకు 100 రూపాయలు ప్రకారం చెల్లిస్తామని అధికారులు చెప్పడంతో వారు రోజుకు ఒక కూలీకి 700 రూపాయలు ఇచ్చి రోజుకు 15 హద్దు రాళ్లు ఏర్పాటు చేసే విధంగా ఒప్పందం చేయడంతో కూలీలు ఆడిందే ఆట పాడిందే పాట.. వాటిని పర్యవేక్షించే అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరించడంతో రైతులకు కష్టాలు తప్పడంలేదు. జగనన ్న శాశ్వత భూహక్కు, భూరక్ష అశాశ్వతము అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బృహత్తర కార ్యక్రమం సక్సెస్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అను'మతిలేని విద్య'.. పర్యవేక్షణ మిథ్య..!

**- గుడిపాడులో గుడ్డి బోధన - ఏళ్ల తరబడి సాగుతున్న తతంగం**

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

ప్రస్తుతం ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. నిబంధనల అమలు విషయంలో ప్రభుత్వం ఎంత కఠినంగా ఉందో ఉపాధ్యాయుల నోటి నుంచి ప్రతి రోజూ వింటూనే ఉన్నాం. ఇవన్నీ రూపాయి నాణేనికి ఒకవైపు...! ఇద్దరు విద్యాధికారులు, అయిదుగురు సీఆర్పీలు వంటి విద్యావ్యవస్థ ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఏకంగా ఏడేళ్లకు పైగా ఎలాంటి గుర్తింపు లేకుండా పాఠశాల నిర్వహించడం, 20 నుంచి 30 మంది విద్యార్థుల పేర్లు ప్రభుత్వ పాఠశాలలో బినామీగా చేర్చి బోధించడం సాధ్యమేనని నిరూపించే సంఘటన యాడికి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి రావడం రూపాయి నాణేనికి మరోవైపు అని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే..!



అనుమతిలేకుండా నిర్వహిస్తున్న సాగర్ విద్యామందిర్ స్కూల్

**- అను'మతిలేని విద్య'..! :** యాడికి మండలం గుడిపాడు పరిధిలోని సాగర్ సిమెంట్స్ నివాస గృహాల పరిధిలో ఏడేళ్లకు పైగా సాగర్ విద్యామందిర్ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేదు. ఎల్‌కేజీ,యూకేజీలతో పాటు 1, 2, 3 తరగతులు యథేశ్చగా నిర్వహిస్తు న్నారు. ప్రస్తుతం ఇక్కడ 23 మంది విద్యార్థులకు ముగ్గురు ప్రయివేటు ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. అంతేగాక ఇక్కడి విద్యార్థుల పేర్లు గుడిపాడులోని ప్రభుత్వ పాఠశాలలోనూ, తాడిపత్రిలోని గుర్తింపు పొందిన పాఠశాలల్లోనూ నమోదు చేయించి మరీ ఇక్కడ పాఠాలు బోధిస్తున్నట్లు తెలుస్తోంది. గతేడాది వరకు తమ ఉపాధ్యాయుల సంఖ్యను నిలుపుకోవడానికి ఇక్కడి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ గుర్తింపు లేని పాఠశాలకు బాగా సహకరించినట్లు తెలుస్తోంది. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో బినామీలుగా నమోదు చేసుకున్న సాగర్ విద్యామందిర్ స్కూల్ విద్యార్థులకు మిగతా 3 లో...



అనుమతిలేని విద్యను పొందుతున్న అమాయకపు చిన్నారులు

## మళ్లీ అధికారం వైకాపాదే

**- పేదల పక్షాన జగన్.. పెత్తందార్ల వైపు చంద్రబాబు..**
**- కనీ విని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు**
**- ప్రజలే మా బలం.. సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**
**- వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో బిఎస్.మగ్బుల్ అహ్మద్**



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త బిఎస్.మగ్బుల్ అహ్మద్

**కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో అధికారం మళ్లీ వైకాపాదే అని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బిఎస్.మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని షాలీమార్ ఫంక్షన్‌హాల్‌లో వాలెంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదల పక్షాన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, పెత్తందార్ల వైపు నారా చంద్రబబునాయుడు ఉన్నారని,నిరంతరం ప్రజా సంక్షేమం, పేదల కోసం ఆలోచించే పార్టీ వైకాపా అని ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైకాపా అధికారంలో చేపట్టిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు పర్చామన్నారు. అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, జగనన్న చేదోడు, వసతి దీవెన, విద్య దీవెన తదతర పథకాలను తీసుకొచ్చి ప్రజల మనస్సు గెలిచిన నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రూ.1000 దాటిన జబ్బుకు ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. 108, 104 అంబులెన్స్‌లను పెద్ద ఎత్తున సమకూర్చి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా అర్హులైన లబ్దిదారులకు పిబిటి పద్ధతి ద్వారా నగదును జమా చేస్తున్నారన్నారు. అర్హత ఉంటే చాలు వివక్షతకు తావులేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. గ్రామపరిధిలో సచివాలయం, రైతు భరోసా మిగతా 3 లో...

## రాజకీయ పక్షాలతో ప్రతివారం సమీక్షిస్తున్నాం

**- క్లైముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై వివిధ రాజకీయ పక్షాలతో ప్రతి వారం సమీక్షిస్తున్నామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివరించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ మిగతా 3 లో...

03ATP23_03ATP23.qxd 23-02-2024 PM 11:56 Page 1



## అనంత అభివృద్ధి ప్రధాత వైకుంఠం ప్రభాకర్‌చౌదరి
### - మీడియా సమావేశంలో దేవళ్ల మురళీ వెల్లడి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంత అభివృద్ధి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి వల్లే సాధ్యమైందని వడ్డెర్ల సంఘం మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ దేవల్ల మురళీ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అనంత పురం అంతా తానే అభివృద్ధి చేశ్నానని పూటకో మాట చెబుతూ ప్రజలను మధ్య పెడుతున్నాడని, 4 సంవత్సరాల 11 నెలల కాలంలో నీవు చేసిన అభివృద్ధి ఏదిలేదని, నగరంలో కార్పోరేషన్ నిధులలో నాలుగు రోడ్లు వేసు కుంటే అభివృద్ధి కాదన్నారు. నగరంలో 15 రోజులపాటు నీటిని అందించే మోటార్లు చెడిపోతే నీళ్లు అందించలేని దౌర్భాగ్య స్థితిలో మీ ప్రభుత్వం ఉందని, ఇక అభివృద్ధి ఎక్కడన్నారు. గత ప్రభుత్వంలో మా నాయకుడు ప్రభాకర్ చౌదరి నగరంలో రాజీవ్‌కాలనీ బ్రిడ్జితోపాటు, శిల్పా రామం వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్‌తో పరిశీల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగాయన్నారు. రూ.91 కోట్ల రూపాయలతో పైపులైన్ల నిర్మాణంతోపాటు 11 రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి రాబోయే రెండు దశాబ్దాల వరకు నగరానికి నీటి సమస్య లేకుండా చేశామని, నగరంలో 120 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతోపాటు, ఎన్టీఆర్ మ్యూ జియం, 100 ఎకరాల్లో శజల్పా రామం, హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియం తరహాలో రెండు కోట్ల తో పిటిసి స్టేడియం ఆధునీకరణ, కల్లూరి సుబ్బారావు మ్యూ జియం, నగరమంతా ఓపె న్ జిమ్ములు, నగరంలో విద్యుత్ నగర్ సర్కిల్ నుంచి జెఎన్‌టియు రోడ్డు వరకు స్మార్ట్ సిటీ పథకం ద్వారా రూ.10.82 కోట్ల గ్రాండ్ పనులు మంజూరు చేయించామని, నగరంలో అదనంగా నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ నిర్మాణం చేసి శాంతి భద్రతల సమస్యలు లేకుండా చేశామని, నగరంలో వేలాది చెట్లు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లు, డ్వాక్రా మహిళలకు కమ్యు నిటీ భవనాలు, 13 వేల రేషన్ కార్డులు,మూడు కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు అందించిన ఘనత గత మా ప్రభుత్వానిదే అన్నారు. మీడియా సమావేశంలో ఎస్సీ సంఘ నాయకులు చిరోళ్ల రామాంజినేయులు పాల్గొన్నారు.



సమావేశంలో దేవళ్ల మురళీ వెల్లడి

## రాష్ట్రస్థాయి పోటీలలో అనంతపురం యువతికి మూడవ స్థానం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం-భారత ప్రభుత్వం నిర్వహించి మై భారత్- వికసిత్ భారత్ 2047 డిక్లమేషన్ పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన చిత్ర వెన్నెల నెహ్రూ యువ కేంద్రం సంగతన్, గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో మూడో స్థానం లో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా వెన్నెలకు ఆంధ్రప్రదేశ్‌స్టేట్ డైరెక్టర్ ఏ.ఆర్. విజయ్‌రావు 25వేలు నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. 2047 సంవత్సరానికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే సామాజిక పురోగతి, రాజకీయాల్లో యువత, ఆర్థిక అభివృద్ధి, సాంకేతిక పెరుగుదల, అంకురార్పణ ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి ఇతర విషయాల పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి మ ఒదటి స్థానంలో నిలిచిన యువతీ యువకులు పాల్గొన్నారు.



నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం
### - ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఏఐఎస్‌ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన ంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. జాన్సన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయి స్వామి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వ మని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి విద్యా ర్థులకు అనేక హామీలు ఇచ్చారని అధికా రంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు పర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహిరస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుం టున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్వరలో జరిగే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఏఐఎస్‌ఎఫ్ అగ్రభాగాన ఉండి పోరాడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శిలు మంజునాథ్, ఉమా మహేష్ నాయకులు హరికృష్ణ, ఆనంద్, అశోక్ భరత్ కిషోర్ వినయ్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు

## యస్‌వి డిగ్రీ కళాశాలకు న్యాక్-ఎ గ్రేడ్ గుర్తింపు

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

ఎస్‌వి డిగ్రీ అండ్ పిజి కళాశాల అనంతపురం, దాని మొదటి చక్రంలోనే న్యాక్-ఎ గ్రేడ్‌తో గుర్తింపు పొందింది. ఎస్‌వి డిగ్రీ కళాశాల 1999లో స్థాపించ బడింది. అనంతపురం, చుట్టుపక్కల జిల్లాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తోంది. ఈ సంస్థ, తల్లిదండ్రులు, కళాశాల విద్యార్థుల అంచనాలకు అనుగుణంగా కృషి చేస్తూ ఉద్యోగ సాధనకు కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తూ వారి జీవన ఉపాధికి తోడ్పడుతుంది. సంస్థ ఛైర్మన్ డా.సి.సోమశేఖర్‌రెడ్డి, న్యాక్-ఎ గ్రేడ్ గుర్తింపు పొందడం పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది ఇప్పటి వరకు సంస్థ సాధించిన విజయాలలో ఒకటి. సంస్థ ఉపాధ్యక్షులు సి.చక్రధ ర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రతిష్టాత్మకమైన విజయాన్ని సాధించడంలో తమ వంతు సహకారం అందించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఇతర భ్యాగస్వాములకు ప్రత్యేకించి రజతోత్సవ వార్షికోత్సవం సందర్భంగా అభినందనలు తెలిపారు. సంస్థ యొక్క ఇది మొదటి అడుగు అని, ఇక నుంచి సంస్థ ఖచ్చితమైన ప్రణాళిక, అమలుతో కూడిన మారెన్నో అవార్డులను సాధించడానికి దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా.సి.సో మశేఖ రరెడ్డి ప్రధాన అధ్యాపకులు డా.వై. మధుసూధన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లా డుతూ.. కళాశాల యాజమాన్యంతోను, సిబ్బందితోను, సమన్వ యంతో సమిష్టి కృషితో కళాశాలను ప్రగతి పథంలో నడిపించడంలో ఎంతో కృసి చేశారని ప్రశంసించారు. ఇంతటి ఘన విజ యాన్ని సాధించడానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ప్రత్యేకరించి కళాశాల వైస్ అధ్యపకులు డా.టి.శ్రీనివాసులుకి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్, నాయక్ కోఆర్డినేటర్ సి.చంద్రశేఖర్‌రెడ్డికి, అధ్యాపక అధ్యాపకేతర బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.


ఎస్‌వి డిగ్రీ కళాశాల (ఫైల్‌ఫోటో)

## మాదిగలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో సమాన వాటా కోసం ఐక్యంగా పోరాడాలి
### - ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని ఉపాధ్యా య భవనంలో జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణతోపాటు విద్య, ఉద్యోగ, ఉపాధి సంక్షేమ, రాజకీయ రంగాలలో మాదిగల సమగ్ర అభివృ ద్ధివైపు నడవా లంటే మాదిగలుగా మన ఉనికి మనం చాటుకోవాలంటే మరో ప్రజాస్వామి కిమైనటువంటి ఉద్య మాన్ని నిర్మించుకుంటూ మాదిగలకు రాజకీయ ప్రాధాన్యతను సాధించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా.చిన్నోళ్ల తిరుపాలు మాదిగ ఎమ్మార్పిఎస్ అనంతపురం జిలా లకన్వీనర్ మెచ్చిరి జయ ప్రకాష్ మాదిగ, కో కన్వీనర్ సాకే గురుమూర్తి మాదిగ, సింగనమల పాండు, కూడేరు లక్ష్మణ్, మండల పకీరప్పమాదిగ, కిరణ్ మాదిగ, కళ్యాణ దుర్గం పట్టణ సీనియర్ నాయకులు పిఎస్ చాంద్ బాషా, కళ్యాణదుర్గం తాలూకా కన్వీనర్లు అనంపల్లి రామన్న, యాటకల్లు రామమూర్తి, కృష్ణాపురం బాబు పిల్లలపల్లి అనిల్‌కుమార్, శెట్టూరు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వెట్టి, తిప్పేస్వామి, కృష్ణాపురం మారుతి, భైరస ముద్రం బాబు, భైరస ముద్రం శ్రీరాములు, లక్ష్మంపల్లి లక్ష్మణ, కరిగానపల్లి మోహన్ బొట్టు వాన పల్లి తిప్పేస్వామి, ఐదుకల్ రమేష్, భానుప్రకాష్, భార్గవ్ ప్రసాద్, ఓబులేసు, ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

## ఆరెకటిక సంఘ అభివృద్ధికి తేదేపా కృషి
### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి


ప్రభాకర్‌చౌదరిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అరెకటిక సంఘ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం గుత్తి పట్టణంలో సునామ జకినీ మాత, మలా ్కమా జకినీ మాత 21వ వార్షికోత్సవ జాతరలో ఆయన పాల్గొన్నారు. గుంతకల్ ఇన్‌చార్జ్ జితేం దర్ గౌడ్‌తో కలిసి స్వామిని దర్శించి పూజలు నిర్వహించి, అనంతరం జరిగి న సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లా డుతూ.. అనంతపురం నగరంలో అరెకటికలకు తెలుగుదేశం ప్రభుత్వ ం రాగానే ఇంటి పట్టాలు మంజరు చేస్తామని, కమ్యునిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సాలా ర్ బాషా, అరెకటిక సంఘ నాయకులు మల్కారి లక్ష్మణరావు, బాబ్జి తదిత రులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మల్కారి లక్ష్మణరావు, బాబ్జి రావు, ఆలయ అధ్యక్షుడు సురేష్‌రావు, సాయినాథ్, రామచంద్రరావు, రాజేష్, కన్నా, అశోక్, హరి, శ్రీధర్‌రావు, సరస్వతిబాయ్, సునీతభాయ్, గౌరీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగాలు సాధించి శిక్షణ కోసం రిలీవ్ అయిన నలుగురి కానిస్టేబుళ్లను సన్మానించిన జిల్లా ఎస్పీ

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో కానిస్టేబుళ్లుగా పని చేస్తూ ఎస్సై ఉద్యోగాలు సాధించిన నలుగురు పోలీసులు రిలీవ్ అయ్యారు. ఎస్సై శిక్షణ కోసం వెళ్తున్న వీరిని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సన్మానించారు. వీరంతా 2018 బ్యాచ్‌కు చెందిన వారు. బుక్కరాయ సముద్రం మండలం రేగడి కొత్తూరుకు చెందిన వి.మణికంఠేశ్వరరెడ్డి ప్రస్తుతం జిల్లా పోలీస్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లా రామాపురంకు చెందిన జి.సూర్యనారాయణరెడ్డి జిల్లాలోని గుమ్మఘట్ట పోలీస్‌స్టేషన్‌లో పెద్ద పప్పూరు మండలం యక్కలూరుకు చెందిన పి.శ్రావణి గుత్తి పోలీస్‌స్టే షన్‌లో శింగనమల మండలం నాగులగుడ్డం తాండాకు చెందిన వెంకటలక్ష్మి అనంత పురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. వీరంతా ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగాల నియామకంలో ఉద్యోగాలు సాధించారు. పై ఉద్యోగ శిక్షణ కోసం వీరంతా జిల్లాలో చేస్తున్న విధు ల నుంచి రిలీవ్ అయ్యారు. వీరందరినీ శుక్రవారం జిల్లా ఎస్పీ సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఎస్బీ సిఐ జాకీర్ హుస్సేన్, సైబర్ విభాగం సిఐ షేక్ జాకీర్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్‌కు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


నగరంఓలని అపుస్మా జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పుల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేది ఆదివారం స్థానిక శ్రీ7 కన్వెన్షన్ హాల్ లో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రీ ప్రైమరీ, ప్రైమరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ శిక్షణ జిల్లా వ్యాప్తంగా దాదాపు 1200 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణ శిశాఖ పట్నంకు చెందిన రామునాయుడు, వాణిశ్రీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్‌ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ రామిరెడ్డి, నాగపీరయ్య, నాగరాజు, సంజీవరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తేజశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు పుల్లారెడ్డి

## సుపరిపాలనే వైఎస్‌ఆర్‌సిపి ధ్యేయం
### - నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

శింగనమల అభివృద్ధితోపాటు సుపరిపాలన ధ్యేయంగా వైఎస్ ఆర్‌సిపి పనిచేస్తుందని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరా ంజినేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని శివపురం, బండమీద పల్లి, పోతు రాజుకాలువ గ్రామాలలో వైకాపా నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ సమన్వయ కర్తగా తనను నియమించారని, మీ అందరి దీవెనలతో తనను గెలిపించాలని కోరారు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి గత టిడిపి పాలనకంటే మెరుగ్గా సాగుతోందన్నారు. సంక్షేమ పాలన చూసిన ప్రతిపక్షాలు వైకాపా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజ ల్లాలని చూస్తున్నారని ఆయన అన్నారు. అలాంటి మాయమాటలు నమ్మిప్ర జలు ఓటు వేసే పరిస్థితుల్లో లేరని, మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపి నాటక అకాడమి ఛైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, వైసీపీ నాయకులు బండమీదపల్లి రామకృష్ణరెడ్డి, శివపురం తిరుపతయ్య, కొండప్ప, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


.ప్రజలకు పరిచయం చేసుకుంటున్న రామాంజినేయులు

## శింగనమలలో ప్రజాపోరు యాత్ర-2

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రజా పోరు యా త్ర-2 శింగనమల మండల కేంద్రం నుంచి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కనంపల్లి చిరంజీ విరెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర వైస్ ప్రెసి డెంట్ సాకే శివశంకర్, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్, శింగ నమల మండల అధ్యక్షులు ఓబిరెడ్డి, గార్లదిన్నె మండల అధ్యక్షులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కనంపల్లి చిరంజీవిరెడ్డి

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ ముస్లిం మైనార్టీలకు కేటాయించాలి
### - ప్రధాన పార్టీలకు మైనార్టీ సంఘాల డిమాండ్

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీలు అత్యధజకంగా ఉన్న ప్రాతాల్లో మైనార్టీలకే పార్టీ టికెట్లుకేటాయించాలని ముస్లిం, మైనార్టీ సంఘాలు, నూర్‌బాషా, దూదేకుల సంఘాల నాయకులు ప్రధాన పార్టీలను డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని నూర్‌బాషా, దూదేకుల భవన్‌లో ముస్లిం, మైనార్టీలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను మైనార్టీ సంఘాల నాయకులు మీడియా సమావేశంలో లేవనెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఒక ఎంపితోపాటు రెండు ఎమ్మెల్యే స్థానాలను మైనార్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అందులోనూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 70వేల మందికి పైగా ముస్లింలు ఓటర్లుగా ఉన్నారన్నారు. అంతటి బలమైన సామాజిక వర్గానికి అనంతపురం అర్బన్ టిడిపి టికెట్ కేటాయిస్తే విజయం చాలా సులువు అవుతుందన్నారు. గతంలో లాగా కాకుండా మైనార్టీ నాయకులందరూ ఏకతాటిపై కలిసి ముస్లిం అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకుంటామన్నారు. ఏ పార్టీ ముస్లిం మైనార్టీలకు రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపి సీటు కేటాయిస్తారో వారికే తమ సం పూర్ణ మద్దతు తెలుపుతామని పేర్కొన్నారు. లేని పక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి తమసత్తా చూపుతామని తెలిపారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న ముస్లిం మైనార్టీ నేతలు

## 20వ డివిజన్ బోయ వీధి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్‌కు ధన్యవాదాలు
### - అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని 20 డివిజన్ బోయ వీధి వాసులు గత పది నెలలుగా పారిశుద్ధ్య సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గురించి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో బోయ కాలనీ వాసులు సమస్యలను ప్రత్యక్షంగా చూసి సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అందుకు అనుగుణ ంగానే కాలనీలో పారిశుద్ధ్య పనులను శరవేగంగా పూర్తి చేయడం పట్ల కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పారిశుద్ధ్య కాలువల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బోయ వీధిలోని కొత్త కాలువ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పీఎం లక్ష్మిప్రసాద్‌కి జీవితాంతం ఉంటుందన్నారు.



సమస్యలను పరిష్కరిస్తున్న దృశ్యాలు

## క్యాంపుకు తరలి వెళ్లిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు


క్యాంపుకు తరలి వెళ్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జుపభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో 7 రోజులు ఫిబ్రవరి 23 నుంచి ఫిబ్రవరి 29 వరకు జరిగే ప్రత్యేక శిభిరం కార్యక్రమాన్ని పాపం పేట గ్రామంలో నిర్వహించ తలపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిటిసి సందీప్, ఎంపిపి వెంకటేష్, జడ్పిటిహెచ్‌ఎస్ హెచ్‌ఎం లక్ష్మిదేవి హాజరై వాలెంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధిలో మీ వంతు కృషి చేయాలని, ప్రజలలో చైతన్యం కలిగేలా అవగాహన కల్పించాలని, సమాజానికి మార్గదర్శ కులుగా ఉండాలని, మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్ శ్రీరాములునాయక్, అధ్యాపకులు సుమంగళి, కుమారి షర్మిల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడే నిరసన దీక్ష
### - పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయండి

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ బెస్త కృష్ణపై జరిగిన దాడికి నిరసనగా నేడు(శనివారం) ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష జరుగుతుంది. కావున గ్రామగ్రామాన ఉన్న మన బెస్త సోదర, సోదరీమణులు, ప్రజాస్వామ్యవాదులు, పెద్ద ఎత్తున తరలివచ్చి, దీక్షను జయప్రదం చేయాలని బెస్త సేవా సంఘం నేతుల ఒకప్రకటన ద్వారా కోరారు.

## నేడు శ్రీ కొండ మీదవేంకటరమణస్వామి రథోత్సవం

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

శ్రీకొం డమీద వేంకట రమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగ 8వ రోజున మాఘశుద్ధ పౌర్ణమి రోజు న శ్రీవారు రథో త్సవం నిర్వహించ డం జరుగు.7వ రోజున శ్రీ కొండమీద రాయుడు శ్వేత గజ వాహనం పై గ్రామ ంలోని పురవీదుల గుండా ఊరేగించారు. తెల్లవారు ఝామున శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. బ్రాహ్మణులచేత ప్రాకారోత్సవం అలివేలమంగమ్మకు శ్రీవారికి జరిగిన ఈ వివాహం అత్యంత కన్నుల పండుగా నిర్వహిస్తారు. రథోత్సవానికి రాష్ట్రం నుండికాక తెలంగాణ,కర్నాటక,తమిలనాడు నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొను న్నారు. ఈ సందర్భంగ గ్రామ సర్పంచు పార్వతి,ఆలయ కమిటి సభ్యులు రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ తాగునీరు,పారుశుద్యం, విద్యుత్ అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు.


శ్రీ కొండమీద రాయుడు రథోత్సవం


శ్వేతగజవాహనం పై ఊరేగుతున్న శ్రీవారు

## బంజారాల సింహగర్జన సభను విజయవంతం చేయండి
### - ఎఐబిఎస్‌ఎస్ డాక్టర్ ఫోరం సభ్యులు డాక్టర్ రమణానాయక్

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఈ నెల 25వ తేది కదిరిలో నిర్వహిస్తున్న బంజారాల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఏఐబిఎస్‌ఎస్ డాక్టర్ ఫోరం సభ్యులు డాక్టర్ రమణానాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన రాష్ట్ర కార్యదర్శి చక్రినాయక్, పుట్టపర్త జిల్లా అధ్యక్షులు ఆంజినేయులునాయక్, కార్యదర్శి కాలునాయక్ వీరితోపాటు వైద్యులు డాక్టర్ రామస్వామి నాయక్, డాక్టర్ ఆనంద్‌నాయక్, డాక్టర్ శివశంకర్‌నాయక్, డాక్టర్ లోకేష్‌నాయక్, డాక్టర్ రాకేష్‌లతో కలిసి సింహ గర్జన బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాగో బంజారా..మరో నందారా నినాదంతో నిర్వహిస్తున్న బహిరంగ సభ బంజారాల రాజకీయ, ఆర్థిక సామాజిక న్యాయ సాధనకు నిర్వహిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంజారా సోదరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభను జయప్రదం చేయండి

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 26న నిర్వహించే రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభను జయప్రదం చేయాలని అనంతపురంలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు దగ్గర పోస్టర్లను విడుదలచేసి, ప్రచారం వాహనం ప్రారంభించారు. మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డిసిసి ప్రెసిడెంట్ ప్రతాప్‌రెడ్డి, ఏపిసిసి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ జిల్లా ఉపాధ్యక్షులు రావు గాజుల వాసు ఉరవకొండ ఇన్‌చార్జ్ రామానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, రాష్ట్ర నాయకులు కడియాల ఫకృద్దీన్, అబ్బాస్ నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వై.ఓబులేసు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల శంఖారావం రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభ పోస్టర్లను పాంప్లెట్స్‌ను విడుదల చేశారు.

## అను'మతిలేని విద్య'.. పర్యవేక్షణ మిథ్య..!


పేరెక్కడో పాఠమిక్కడ అన్నట్లు తరగతి గదిలోని విద్యార్థులు


గుర్తింపులేని పాఠశాలలోని తరగతి గదులు

**మొదటిపేజీ తరువాయి...** కూడా ప్రభుత్వం అందించే విద్యాకానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద అందించడానికి గతేడాది వరకు ఇక్కడి ప్రభుత్వ ఉపాధ్యాయులు తహతహలాడేవారని స్థానికులు చర్చించుకుం టున్నారు. మండల కేంద్రానికి మారుమూలన ఉండటంతో అనుమతిలేని బోధన అవాంతరాలు లేకుండా సాగిపోతోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**ః పర్యవేక్షణ మిథ్య..!** తరచూ ప్రభుత్వ పాఠశాలల పనితీరును, విద్యార్థుల హాజరును పర్యవేక్షించడానికి ఎంఈవో-1, ఎంఈవో-2, సీఆర్పీ వంటి అధికారులను నియమించినా ఈ గుర్తింపులేని పాఠశాల అర్ధ దశాబ్దానికి పైగా కొనసాగడం పలు అనుమానాలకు తావిస్తోంది. అర్థబలం ఉంటే నిబంధనలతో పనేముంది అన్నట్లు ఎలాంటి గుర్తింపు గాని, పాఠశాల నిబంధనలు గాని, ఉపాధ్యాయుల నియామక నిబంధనలు గాని పాటించకుండా వాటిని గాలికి వదిలేసిన తీరు విమర్శలకు దారి తీస్తోంది. గుడిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో 2017 నుంచి 2023 వరకు 1,2,3 తరగతుల విద్యార్థుల సంఖ్య 54 నుంచి 97 వరకు ఉండగా ఈ ఏడాది అది 36కు పడిపోవడం విశేషం. ఇటీవల సాగర్ సిమెంట్స్ యాజమాన్యం మండలంలోని 10వ తరగతి ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందించడంతో హాజరైన అధికారులు గుర్తింపులేని పాఠశాలను గుర్తించడ గమనార్హం సాధారణ వ్యక్తులు ఇలా గుర్తింపు లేకుండా, విద్యార్థుల పేర్లు మరోచోట నమోదు చేసి పాఠశాల నిర్వహిస్తే వెంటనే జప్తు చేసే విద్యాధికారులు ఈ పాఠశాల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.ఈ విషయం పై విద్యాధికారి కాశప్పను వివరణ కోరగా 'సాగర్ విద్యామందిర్ స్కూల్‌కు గుర్తింపులేని మాట వాస్తవమే. ఈ విషయం ఇటీవలే మాకు తెలిసింది. ఇక్కడి పాఠశాల పిల్లల పేర్లు గుడిపాడు ప్రభుత్వ పాఠశాలలో ఉంటే తొల గింపు చర్యలు చేపట్టాం. చిన్నారుల భవిత దృష్ట్యా ఈ ఏడాది కొసాగించి వచ్చేఏడాది అనుమతి తెచ్చుకొనకుంటే పాఠశాలను మూసివేయిస్తాం.' అన్నారు.

## 25న గ్రూప్-2 పరీక్షలు నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి...** టేబుల్స్ ఏర్పాటు లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మున్సిపల్ కమీషనర్లు, మండలాల తహశీల్దార్లు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మారుమూల ప్రాంతాల నుండి పరీక్షాకేంద్రాలకు అభ్యర్థులు చేరుకునేందుకు ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, వారి వెంట హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకరావాలన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిపిఎస్‌సి డిప్యూటి సెక్రటరీ అపరంజని, సెక్షన్ ఆఫీసర్లు నవజ్యోతి, యశోద, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్‌పి లక్ష్మినారాయణరెడ్డి, సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, మెప్మా పిడి విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, మార్కెటింగ్ ఎడి చౌదరి, డిఇఒ వరలక్ష్మి, డిపిఒ ప్రభాకర్‌రావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డివిఈఒ వెంకటరమణానాయక్, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంటుల, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ అధికారం వైకాపాదే

**మొదటిపేజీ తరువాయి...** కేంద్రం, హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి గ్రామ పరిధిలోనే అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. రైతాంగానికి పెద్ద ఎత్తున వెన్నుదన్నుగా నిలుస్తు వారికి తోడ్పాటునందిస్తూ రైతు ప్రభుత్వంగా రాష్ట్రంలో ఉందన్నారు. గతంలో ఏమైనా అవసరాల కోసం మండల వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని, వాటికి స్వస్థి పలికి రైతు వద్దకే ప్రభుత్వ సేవలు అందజేయడం గర్వకారణం అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడి విత్తనాలు, పండించిన పంటకు గిట్టుబాటు ధర, నష్టపోయిన పంటకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందజేస్తున్నామన్నారు. అంతకు ముందు వాలెంటీర్లను డిఎస్ మగ్బుల్ అహ్మద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


వాలెంటీర్లను సన్మానిస్తున్న బిఎస్.మగ్బుల్ అహ్మద్

## రాజకీయ పక్షాలతో ప్రతివారం సమీక్షిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి...** నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, వంశీకృష్ణ, వేకంట శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాజకీయ పక్షాల ప్రతినిధులు వెలువరించిన అభ్యంతరాలను విచారించి చర్యలుత ఈసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం సిబ్బంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు వారికి శిక్షణ ఇస్తున్నామని, పోలింగ్ కేంద్రాలన్నింటిలో మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని, ఫారమ్ -6, 8 క్లైములకు సంబంధించి నిర్ణీత గడువులో ఉన్నాయని, గడువు దాటిన తరువాత వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫారమ్-7 దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకచర్లయు చేపడుతున్నామన్నారు.

